క్లుప్తంగా

అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలు



కాజ పడమరలో పింఛన్లు అందిస్తున్న దృశ్యం

యలమంచిలి: అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత జగనన్న ప్రభుత్వానికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. కాజ పడమర గ్రామంలో నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు శనివారం ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోపిని గ్రామ ప్రజలు శాలువా, పూల మాలలతో సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గుబ్బల వేణు గోపాలస్వామి, పాలంకి శ్రీనివాసరావు, వరసాల చిట్టిబాబు పాల్గొన్నారు.

జున్నూరులో..

పోడూరు: వైఎస్సార్ సీపీ కార్యకర్తలందరూ సమిష్టిగా పనిచేస్తూ ముందుకు సాగాలని పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి పిలుపునిచ్చారు. జున్నూరు గ్రామంలో సొసైటీ చైర్మన్ డీటీడీసీ బాబు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద శనివారం కొత్తగా మంజూరైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు, పింఛన్లు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని అందజేశారు. అనంతరం ఆయనను పార్టీ కార్యకర్తలు అందరూ ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, సర్పంచ్ జమ్మూ బేబీ మహాలక్ష్మీ, కలిదిండి గణపతిరాజు పాల్గొన్నారు.

రాజన్న దయతోనే ఇంజనీర్ అయ్యా

పాలకొల్లు అర్బన్: దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖరరెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టడంతో తాను ఇంజనీర్‌గా స్థిరపడి చంద్రయాన్-3లో పనిచేసే అరుదైన అవకాశం కలిగిందని పాలకొల్లు మండలం దగ్గులూరు గ్రామానికి చెందిన శిద్దాని శ్రీనివాసరావు వెల్లడించారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) చంద్రయాన్-3లో పనిచేసిన ఇంజనీర్ శ్రీనివాసరావును శనివారం శాలువాతో సత్కరించి అభినందించారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, పార్టీ మండల కన్వీనర్ ఎం మైఖేల్‌రాజు, గ్రామ సర్పంచ్ విశ్వనాథం కనకభద్రం పాల్గొన్నారు.

నరసాపురం ఫెర్రీ వేలం రద్దు

నరసాపురం రూరల్: కీలకమైన నరసాపురం - మాధవాయిపాలెం రేవులో టోల్స్ వసూలు చేసుకునే హక్కులు పొందిన గుత్తేదారు సక్రమంగా చెల్లింపులు చేయకపోవడంతో సెప్టెంబరు 4న రేవులో టోల్స్ వసూలు చేసుకునేందుకు వేలం పాట నిర్వహించేందుకు సన్నాహాలు చేశారు. అయితే పాత గుత్తేదారు రూ.44లక్షలు చెల్లించడంతో మళ్లీ రేవును అతనికి అప్పగిస్తూ జేసీ తీర్మానించి జిల్లా ఉన్నతాధికారులకు నివేదించింది. ఉన్నతాధికారుల సూచనల మేరకు వేలం పాట ప్రక్రియను రద్దు చేసినట్లు ఎంపీడీవో ఎన్వీ శివప్రసాద్‌యాదవ్ తెలిపారు.

అమలాపురం వెళ్లి పింఛన్ అందజేత

యలమంచిలి: మేడపాడు గ్రామానికి చెందిన యార్లగడ్డ నవరత్నం అనారోగ్యరీత్యా వైద్యం నిమిత్తం అమలాపురంలో తన కుమార్తె తెన్నేటి సుజాత ఇంట్లో ఉంటున్నారు. నడలేని స్థితిలో ఉన్న నవరత్నం పింఛన్ తీసుకోవడానికి రాలేకపోయింది. దీంతో మేడపాడు గ్రామ వలంటీర్ యార్లగడ్డ అజయ్ శనివారం అమలాపురం వెళ్లి పింఛన్ అందజేశారు. అమలాపురం వచ్చి పింఛన్ అందజేసిన అజయ్‌కు నవరత్నం కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

వైఎస్సార్ ఆశయ సాధన జగన్‌తోనే సాధ్యం

చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు



నరసాపురం రూరల్: క్యాంపు కార్యాలయం వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ప్రసాదరాజు



పెనుగొండ: తూర్పుపాలెంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

నరసాపురం రూరల్: దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధనకు శ్రమిస్తున్న తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా చీఫ్‌విప్ క్యాంపు కార్యాలయం, స్టీమర్‌రోడ్డు కూడలి, మున్సిపల్ కార్యాలయాల్లోని వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు చీఫ్‌విప్ ప్రసాదరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన పార్కును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి మరణించి 14 ఏళ్లయినా ప్రజల గుండెల్లో ఆయన చిరస్మరణీయుడిగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీవెంకటరమణ, వైస్ చైర్మన్‌లు కామన నాగిని, కొత్తపల్లి భుజంగరాయుడు, జెడ్పీటీసీలు బొక్కా రాధాకృష్ణ, తిరుమాని బాపూజీ పాల్గొన్నారు. అలాగే దర్బరేవు గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు పూలమాలలు వేసి నివాళులర్పించాలరు. లక్ష్మణేశ్వరం, వేములదీవి, రాజుల్లంక, కొప్పర్రు, కొత్తనవరసపురం, సీతారామపురం, పాతనవరసపురం, చిట్టవరం తదితర గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు వైఎస్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.

సంక్షేమ రథసారథి డాక్టర్ వైఎస్సార్

పెనుగొండ: సంక్షేమ రథసారథి, అభివృద్ధి ప్రధాత పేదలకు అండగా నిలిచిన మహనీయుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. డాక్టర్ వైఎస్సార్ 14వ వర్ధంతి సందర్భంగా శని వారం తూర్పుపాలెంలో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, పోడూరు జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరిపెద్దిరాజు, కార్పొరేషన్ల డైరెక్టర్లు మామిడి శెట్టి కృష్ణవేణి, పోతుమూడి రామచంద్రరావు, సరేళ్ల లాజరస్ పెనుగొండలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వరరెడ్డి, మండల కన్వీనరు నల్లిమిల్లి వేణుప్రతాపరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు ఆధ్వర్యంలో, ఇలపర్రులో ఎంపీటీసీ సభ్యురాలు పడపట్ల పద్మనాగేశ్వరి సొసైటీ చైర్ పర్సన్ వేంద్ర వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సోమరాజు చెరువులో సర్పంచ్ దంపనబోయిన రూప ఆధ్వర్యంలో, సిద్ధాంతంలో ఎంపీటీసీ సభ్యుడు చిన్నం ఏడుకొండలు ఆధ్వర్యంలో, ములపర్రులో గుత్తుల రాంబాబు, నలిమిల్లి రాజబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.

ఆచంటలో..

డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని ఆచంట మండలంలో గ్రామ గ్రామాన జరుపుకున్నారు. ఆచంటలోని వైఎస్సాఆర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వైట్ల కిషోర్ ఆధ్వర్యంలో పండ్లు బ్రెడ్స్ పంపిణీ చేసి, అనంతరం భారీ అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోట సరోజని వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు ఉల్లం జ్యోతిరామానుజం, తప్పెట్ల విజయకుమారి వెంకట్రావు, దేవస్థానం చైర్మన్లు నెక్కంటి రామలింగేశ్వరరావు, వేమన అప్పారావు పాల్గొన్నారు. కొడమంచిలిలో మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారాం, ఎంపీటీసీ యల్లమెల్లి రాజేష్, ఏఎంసీ డైరెక్టరు జక్కంశెట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు.

మహానేతకు ఘన నివాళులు



యలమంచిలి: ఎంపీడీఓ కార్యాలయం వద్ద రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ రావూరి వెంకటరమణ



పోడూరు: కొమ్ముచిక్కాలలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

యలమంచిలి: దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మండలంలోని 32 గ్రామాలలో శనివారం మహానేత విగ్రహాలకు ఆయన అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసిన ఎంపీపీ రావూరి వెంకటరమణ మాట్లాడుతూ దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి భౌతికంగా మనమధ్య లేకపోయినా ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా నేటికీ రాష్ట్ర ప్రజల మనస్సులో జీవించే ఉన్నారన్నారు. కలగంపూడిలో పార్టీ మండల కన్వీనర్ పాత్తూరి బుచ్చిరాజు, ఆధ్వర్యంలో, శిరగాలపల్లిలో సర్పంచ్ చిలుకూరి సుబ్బారావు, యలమంచిలిలంకలో సర్పంచ్‌ల చాంబర్ మండల అధ్యక్షుడు వల్లభు సాయి వెంకట నరసింహారావు, దొడ్డిపట్లలో జేసీఎస్ చైర్మన్ ఓదూరి భాస్కరరావు, ఇలపకుర్రులో చిలువూరి కుమార దత్తాత్రేయవర్మ, బాడవలో ఇలపకుర్తి నరసింహారావు, చింతదిబ్బలో ఉచ్చుల స్టాలిన్, బూరుగుపల్లిలో బోనం బులివెంకన్న, కొంతేరులో జక్కంశెట్టి భాగ్యలక్ష్మి, మేడపాడులో గుర్రాల వెంకట్రావు, మట్లపాలెంలో చల్లా విశ్వేశ్వరరావు, యలమంచిలి సెంటర్లో మోకా నరసింహారావు, కాజ పడమరలో గుబ్బల వేణు, కాజ తూర్పులో పాలంకి శ్రీనివాసరావు, పెనుమర్రులో కవురు గోపి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

పాలకొల్లు సెంట్రల్: పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. శనివారం పార్టీ కార్యాలయంలో రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షులు యడ్ల శివాజీ, షేక్ మహబూబ్‌జానీ, కొలుకులూరి అర్జునరావు, రొక్కాల బెన్నీ పాల్ పాల్గొన్నారు.

పోడూరులో...

పోడూరు: మండంలోని కొమ్ముచిక్కాల గ్రామంలో శనివారం వైఎస్సార్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, గ్రామ ప్రముఖులు గుంటూరు చంటి రాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగరాజు బాలాజీ వర్మ తదితరులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సంక్షేమానికి చిరునామా రాజన్న



పాలకొల్లు అర్బన్: రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి)



పెనుమంట్ర: మార్టేరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



మొగల్తూరు: వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పాలకొల్లు అర్బన్: రాష్ట్రంలో పేదల సంక్షేమం కోసం ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు అమలు చేసి సంక్షేమానికి చిరునామాగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి నిలిచారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు పట్టణంలో శనివారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని గాంధీబొమ్మల సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అలాగే 24, 25వార్డులో ఆ వార్డు ఇన్‌చార్జ్‌లు కావలి శ్రీను, రావి నాగేశ్వరరావు విరాళంతో పేదలకు చీరలు పంపిణీ చేశారు. అలాగే కొత్తగా మంజూరైన పింఛన్లు లబ్ధిదారులకు అందజేశారు. రాహుల్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు గుడాల గోపి వితరణతో భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, చింతలపూడి, దెందులూరు పార్టీ పరిశీలకుడు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, పార్టీ మండల కన్వీనర్ ఎం మైఖేల్‌రాజు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చినిమిల్లి గణపతిరావు, చెన్ను విజయ్, పార్టీ నాయకులు ముచ్చర్ల శ్రీరామ్, సాలా నరసయ్య, ఎంఎస్ వాసు, కోరాడ శ్రీనివాస్, పాల్గొన్నారు. అలాగే వాలమర్రు ప్రాథమిక పాఠశాల ఆవరణలో దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి సొసైటీ త్రిసభ్య కమిటీ అధ్యక్షుడు వేంద్ర సింహాచలం, గ్రామపెద్దలు పూలమాల వేసి నివాళులర్పించారు. శివదేవునిచిక్కాలలో వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, పింఛన్లు లబ్ధిదారులకు అందజేశారు. గ్రామ సర్పంచ్ దిడ్ల మణివజ్రం, ఉపసర్పంచ్ ఆకుల నాగమురళి, కోఆప్షన్ మెంబర్ తండా ఇస్సాక్‌రాజు పాల్గొన్నారు.

వాడవాడలా రాజన్నకు నివాళి

పెనుమంట్ర: మండలంలో వాడవాడలా దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సభలను శనివారం ఘనంగా నిర్వహించారు. పెనుమంట్రలో ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి, పెనుగొండ ఏఎంసీ చైర్‌పర్సన్ వెలగల వెంకటరమణ, మార్టేరులో జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెనుమంట్ర ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి ఆధ్వర్యంలో గర్భిణులు బాలింతలకు పోషకాహార కిట్స్‌ను పంపిణీ చేశారు. మాముడూరులో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గూడూరి దేవేంద్రుడు, పొలమూరులో వైఎస్సార్ సీపీ దళిత సంఘ నాయకులు వల్లమూడి ప్రదీప్‌కుమార్, చింతపల్లి గురుప్రసాద్, ఓడూరులోబుర్రా రవికుమార్, మార్టేరులో మండల మాజీ కన్వీనర్ సత్తి విష్ణుకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు.

మొగల్తూరులో...

మొగల్తూరు: తీర ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి 14వ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మొగల్తూరు పంచాయతీ కార్యాలయం సమీపంలోని రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడవల మేరీ,ఉపసర్పంచ్ బోణం నర్సింహరావు, సంకు రాము, కుక్కల కృష్ణమోహన్,పడవల సత్యనారాయణ, పాల్గొన్నారు. కేపీ పాలెం సెంటర్‌లో సర్పంచ్ కడలి సోంబాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ కొల్లాబత్తుల రవి కుమార్, తంగెళ్ల భాస్కరరావు ఆధ్వర్యంలో పేరుపాలెం సెంటర్లో కర్రి ఏసుబాబు, మేకం శ్రీనివాస్, పాలా లక్ష్మణరావు ఆధ్వర్యంలో, కాళీపట్నం పడమరలో దొంగ ఆదినారాయణ, దొంగ నాగముని, కోడె మదన్ మోహన్ ఆధ్వర్యంలో, కొత్తోటలో రాష్ట్ర వన్నెకుల కార్పొరేషన్ డైరెక్టర్ బందన పూర్ణ చంద్రరావు, సర్పంచ్ పడవల సత్యనారాయణ ఆధ్వర్యంలో, ముత్యాలపల్లిలో రేవు రాంబాబు, బర్రి సామోరు ఆధ్వర్యంలో, శేరేపాలెంలో సర్పంచ్ తణుకుల మునేశ్వరరావు, కొత్తపల్లి బాబి ఆధ్వర్యంలో, కొత్తపాలెంలో సర్పంచ్ లోకం నాగలక్ష్మి నాని,నిప్పులేటి సుబాస్ చంద్రబోష్ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు.